నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

గురువారం 16 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 16, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16



**తీపికబురు:** సనత్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ హ్యాట్రిక్ గెలుపు పక్కా అని సిఖ్‌వాడ బస్తీలో ప్రచార పర్యటనలో మిఠాయి తినిపిస్తున్న మహిళ

• మహానగర రాజకీయాల్లో తారక మంత్రం



హ్యాట్రిక్ గెలుపునకు రూట్ మ్యాప్

# విజనరీ లీడర్.. గ్రేటర్ ఫైటర్

- నేటి నుంచి మంత్రి కేటీఆర్ రోడ్ షో
- ఎన్నికలు ఏదైనా తిరుగులేని నేతగా గుర్తింపు
- జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ముఖ్య భూమిక
- రెండు పర్యాయాలు సొంతంగానే మేయర్ పీఠం
- 2018 అసెంబ్లీ ఎన్నికల్లోనూ మంత్రి కేటీఆర్ సత్తా
- రోజుకు రెండు నుంచి మూడు నియోజకవర్గాల్లో
- అభ్యర్థులకు కలిసిరానున్న యువ నేత క్యాంపెయిన్

**మంత్రి కేటీఆర్ రోడ్‌షో వివరాలు**
(రోజూ సా. 5 నుంచి 10 గంటల వరకు)

- 16 కూకట్‌పల్లి/ కుత్బుల్లాపూర్
- 17 జూబ్లీహిల్స్/ ఖైరతాబాద్
- 18 నాంపల్లి/ గోషామహల్/ సికింద్రాబాద్
- 19 అంబర్‌పేట/ ముషీరాబాద్
- 20 ఉప్పల్/ ఎల్బీనగర్

**గ్రేటర్ రాజకీయాల్లో** మరోసారి విజనరీ లీడర్ కేటీఆర్ గులాబీ ఫైటర్‌గా బరిలోకి దిగుతున్నారు. ఇప్పటికే మహానగర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన మంత్రి కేటీఆర్ గురువారం నుంచి రోడ్ షో ప్రారంభించనున్నారు. రోజుకు రెండు నుంచి మూడు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల తరపున ప్రచారం చేయనున్నారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తనదైన మాటల తూటాలతో ప్రత్యర్థులను ఓడించి, గ్రేటర్ పీఠంపై రెండు సార్లు గులాబీ జెండా ఎగురవేయడంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌దే ముఖ్య భూమిక. అదే విధంగా 2018 అసెంబ్లీ ఎన్నికల్లోనూ అన్నీ తానై నడిపించి గ్రేటర్‌లో 14 స్థానాల్లో విజయదుందుభి మోగించారు. ఇప్పుడు మరోమారు బీఆర్ఎస్ సర్కారు హ్యాట్రిక్ విజయంలో కీ రోల్ పోషిస్తూ.. నేటి నుంచి 20వ తేదీ వరకు మంత్రి కేటీఆర్ రోడ్ షో చేపట్టనున్నారు. యువనేత రాకతో ఇటు క్యాడర్‌లో, అటు అభ్యర్థుల్లో నూతనోత్సాహం కనిపించనున్నది.

- సిటీబ్యూరో, నవంబరు 15 (నమస్తే తెలంగాణ)

## గ్రేటర్ బరిలో..
## 571 మంది అభ్యర్థులు

అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 312 మంది అభ్యర్థులు

మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాలో 126 మంది..

జీహెచ్ఎంసీ పరిధిలోని రంగారెడ్డి నియోజకవర్గాల్లో 133 మంది..

{ 102 మంది నామినేషన్ల ఉపసంహరణ }

7

2

# ఓటర్ స్లిప్‌ల పంపిణీ

సిటీబ్యూరో, నవంబరు 15 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా వారి పోలింగ్ కేంద్రం, బూత్‌ల వివరాలతో కూడిన ఓటర్ స్లిప్‌లను ఎన్నికల అధికారులు బుధవారం పంపిణీ చేశారు. హైదరాబాద్ జిల్లా పరిధిలోని 4119 పోలింగ్ కేంద్రాలు, 45 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నందున జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో బూత్ లెవల్ అధికారులు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ స్లిప్‌లతో పాటు ఓటరు గైడ్ బుక్‌లెట్ ఓటింగ్ ప్రక్రియ, వినియోగంలో అర్హత గల పత్రాలు, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాలు, అభ్యర్థుల వివరాల సమాచారాన్ని అందిస్తున్నారు. ఇతర వివరాలను VOTERS.CCI.GOV.IN వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో కూడా ఓటరు స్లిప్‌ల పంపిణీ కార్యక్రమం ఈ నెల 23వ తేదీ వరకు కొనసాగుతుందని అధికారులు తెలిపారు.



**జయం మనదే..:** గాంధీకుటీర్ బస్తీలో బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు విజయ సంకేతం చూపుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్